

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

సోమవారం 14, జూలై 2025 పేజీలు - 8


## పార్టీలకు అతీతంగా సీఎం సభకు రావాలి

**- కాంగ్రెస్ ప్రభుత్వం చేతల ప్రభుత్వం**

**- సీఎం సభతో తుంగతుర్తి దశ మారుతుంది**

**- ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి**



తిరుమలగిరి, మేజర్‌న్యూస్ ః నేడు జరిగే సిఎం రేషన్ కార్డుల పంపిణీ బహిరంగ సభను భువనగిరి ఎంపి చామల కిరణ్ కుమార్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మందుల సామెల్, ఎమ్మెల్సీ శంకర్‌నాయ క్‌లు కలిసి సభా ప్రాంగణాన్ని పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేతల ప్రభుత్వమని సిఎం సభతో తుంగతుర్తి నియోజకవర్గం దశ మారబో తుందని భువనగిరి ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. నేడు జరిగే తుంగతుర్తి సిఎం రేవంత్‌రెడ్డి సభకు నియోజకవర్గం ప్రజలు పార్టీలకు అతీతంగా తరలిరావాలని కోరారు. బిఆర్‌ఎస్ పార్టీ మాదిరిగా మాటలకే పరిమితం కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం చేతల ప్రభుత్వం అని అన్నారు. రేషన్ కార్డుల పంపిణీ చరిత్ర అని కొనియాడారు. నేడు జరిగే సభలో తుంగతుర్తి నియోజకవర్గానికి సిఎం వరాల జల్లు కురిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే మందుల సామెల్ మాట్లాడుతూ కనివిని ఎరుగని రీతిలో సిఎం సభ జరుగుతుందని కాంగ్రెస్ కార్యకర్తలు క్రమశిక్షణతో సభను విజయవంతం చేసుకోవాలని సూచించారు. దళిత నియోజక వర్గంలో రేషన్ కార్డుల పంపిణీ చారిత్రాత్మకంగా నిలుస్తుందని అన్నారు. సభకు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, వివిధ మండలాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉమెన్స్ డెవలప్‌మెంట్ అబ్ కలెక్టర్‌చే శంకుస్థాపన



మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : మిర్యాలగూడ పట్టణం టాకా రోడ్డులోని సిక్కు బజార్‌లో నూతనంగా ఉమెన్స్ డెవలప్‌మెంట్ అబ్ శంకుస్థాపన చేసిన నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అనంతరం తుడి ఫంక్షన్ హాల్లో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ప్రారంభించారు. వైద్యులు వచ్చిన ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అధిక జబ్బులతో బాధపడుతున్న వారిని నార్కెట్పల్లి కామినేని హాస్పిటల్ కి రిఫర్ చేసిన వైద్యులు. కార్యక్రమంలో తేజ్ దీప్ కౌర్ మేనన్ తెలంగాణ సిక్కు సొసైటీ ప్రెసిడెంట్, అమర్నాథ్ పరమేందర్ సింగ్, కోహ్లీ కిరణ్ సింగ్, ఇంద్రజిత్ సింగ్ జి గౌలిగూడ గురుద్వారా సాహెబ్ ప్రెసిడెంట్ ,దర్శన్ సింగ్ అమీర్పేట్ గురుద్వారా సాహెబ్ ప్రెసిడెంట్ ,మాన్సింగ్ మిర్యాలగూడ గురుద్వారా సాహెబ్ ప్రెసిడెంట్ , బౌండ్ జరవర్ సింగ్ ఇందిరమ్మ కాలనీ ప్రెసిడెంట్, మరియు అర్జున్ సింగ్, సూరజ్ సింగ్, హాజర్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

## పెట్టుబడి డబ్బు వారంలో రెట్టింపు అంటే నమ్మవద్దు..

**సోషల్ మీడియాలో ప్రముఖుల ఇంటర్వ్యూలతో నకిలీ వీడియోస్**

**అత్యాశకు పోయి ఆర్థికంగా నష్టపోవద్దు ః జిల్లా ఎస్పీ**



సూర్యాపేట కలెక్టరేట్, మేజర్‌న్యూస్ ః ప్రస్తుత సమాజంలో సాంకేతికత బాగా అభివృద్ధి చెంది నది, ప్రతి ఒక్కరికి ఇంటర్నెట్‌తో కూడిన అత్యా ధునిక మొబైల్స్ అందుబాటులో ఉంటున్నాయి, ప్రజల ఆశను, అవసరాలను, అవగాహన లోపా న్ని అవకాశంగా చేసుకుని కొత్త తరహాలో సైబర్ మోసగాళ్ళు ప్రజలను మోసం చేస్తూ డబ్బులు దోచేస్తున్నారని జిల్లా ఎస్పీ మిగతా 2లో




# ఉచిత కంటి వైద్య శిబిరంలో వైద్యం అందిస్తున్న గుర్రం హేమ



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని రావిగూడెం గ్రామానికి చెందిన తాజా మాజీ ఉపసర్పంచ్ గుర్రం అంజయ్య కుతూరు హేమ వైద్య వృత్తిని ఎంచుకొని తన అనుకున్న లక్ష్యాన్ని నెరవేర్చుకున్నారు. ఉచిత కంటి వైద్య శిబిరంలో కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఐదవ విడత ఉచిత కంటి వైద్య శిబిరంలో భాగంగా ఆదివారం మర్రిగూడ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంలో పాల్గొని ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో పేదలకు ఉచిత కంటి ఆపరేషన్లో తన వృత్తిలో భాగంగా వైద్య సహాయాలు అందించారు. ఈ సందర్భంగా పలువురు హర్షం వ్యక్తం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

# బీసీ రిజర్వేషన్లను అడ్డుకోవాలని చూస్తే ఎవరిని వదిలి పెట్టం

**- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్**

**- భద్రాచలం సీతారామచంద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు**



మునుగోడు, మేజర్‌న్యూస్ : బీసీ రిజర్వేషన్లను అడ్డుకోవాలని చూస్తే ఎవరిని వదిలి పెట్టం అని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు. ఆదివారం ఖమ్మం జిల్లా భద్రాచలం సీతారామచంద్ర ఆలయానికి వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగంలో 42 శాతం రిజర్వేషన్‌ల కోసం ఆర్డినెన్స్ ద్వారా చట్ట సవరణ చేయాలన్న రాష్ట్ర క్యాబినెట్ నిర్ణయం అభినందనీయం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రిజర్వేషన్ బిల్లుని ఆమోదింపజేసి కేంద్రానికి పంపించి మూడు నెలలు గడుస్తున్న స్పందించడం లేదని విమర్శించారు. రాబోయే రెండు, మూడు రోజుల్లో హైదరాబాదులో బీసీల రిజర్వేషన్ల పెంపుపై అన్ని రాజకీయ పార్టీల వైఖరి, రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం పై భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. ఈ మీడియా సమావేశంలో ఆయన వెంట బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షులు కనకాల శ్యామ్ కురుమ, బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు టీ.విక్రమ్ గౌడ్, బీసీ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పానుగంటి విజయకుమార్ గౌడ్, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బూడిద మల్లికార్జున్, భాస్కర్‌లు ఉన్నారు.

# పెట్టుబడి డబ్బు వారంలో రెట్టింపు అంటే నమ్మవద్దు..

(మొదటిపేజీ తరువాయి)

కె.నరసింహ ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఉపయోగించి ప్రముఖ వ్యక్తుల, ప్రజాదరణ పొందిన వ్యక్తుల యొక్క నకిలీ వీడియోస్ సృష్టించి సైబర్ మోసగాళ్ళు ప్రజలను ఆర్థిక మోసాలకు గురి చేస్తున్నారని హెచ్చరించారు. అట్టి వీడియోస్ సోషల్ మీడియాలో అనగా ఫేస్‌బుక్, ట్విట్టర్, ఇన్‌స్టాగ్రామ్, పబ్లిక్ యాప్ ఇలా రకరకాల సోషల్ మీడియా యాప్‌ల నందు వైరల్ చేస్తున్నారని వివరించారు. ప్రభుత్వ పథకాలు, మ్యుచువల్ ఫండ్స్, బ్యాంకింగ్ రంగాలు, ఫిక్స్‌డ్ డిపాజిట్, ఆన్లైన్ ట్రేడింగ్, షేర్స్ కొనడం మొదలగు వాటిలో డబ్బులు పెట్టుబడి పెట్టగా వారం రోజుల్లో అవి రెట్టింపు అవుతాయి, మంచి లాభం వస్తాయని మీరు పెట్టుబడులు పెట్టి లాభాలు పొందండని వీడియోలు సృష్టించబడుతున్నాయని తెలిపారు. వీటిని చూసి చాలా మంది అమాయక ప్రజలు అత్యాశకు పోయి పెట్టుబడులు పెట్టి ఆర్థికంగా నష్టపోతున్నారని ఎస్పీ పేర్కొన్నారు. ఇలాంటి వీడియోల నుండి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎవరు ఆర్థిక మోసాలకు గురికావద్దని కోరారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల 2008 - 2010 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం పోచంపల్లి పురపాలక కేంద్రంలోని ధనలక్ష్మి ఫంక్షన్ హాల్లో ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను శాలువా మెమొంటోలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మల్లేపల్లి గోవర్ధన్, నల్ల వెంకటేష్ విద్యార్థులు ముక్తాల నరసింహ, అనందాసు బాలకృష్ణ, తండ శ్రీశైలం,ఏర్వ విగ్నేష్, చేరాల లింగస్వామి, సీత శ్రవణ్, కొయ్యడ శ్రీనివాస్, కట్కూరి లింగస్వామి, ఏండి సాబేర్, బళ్లారి బిక్షపతి, రాము, మహేష్, ప్రసాద్ గుండు ప్రవీణ్, సంజు, భాను వడ్డేపల్లి సూర్య కుమారి, శ్రీలక్ష్మి,బొంగు కీర్తి, ఝాన్సీ, మాధవి, శ్రీలత, భార్గవి, అరుణ, కళ్యాణి, కవిత, నాగమణి, స్వాతి, త్రివేణి, తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ దారుల సన్నాహక గర్జనను విజయవంతం చేయండి

## ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ

భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : ఈనెల 22న యాదాద్రి భువనగిరి జిల్లాలో జరగనున్న పెన్షన్ దారుల సన్నాహక గర్జనను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు దుబ్బ రామకృష్ణ అన్నారు. ఆదివారము భూధాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి, ఆసరా పెన్షన్ దారుల పోరాట సమితి సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశం విహెచ్‌పిఎస్ నాయ కులు మల్యాల మధు ఇంచార్జ్‌ల అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ విహెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు ధరణికోట నరసింహ, మండల ఇంచార్జ్ సందల శ్రీనివాస్ మాదిగ ,మండల అధ్యక్షులు పాముకుంట్ల బస్సయ్యలు పాల్గొని మాట్లాడుతూ మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగులు వృద్దులు, వితంతువులు, వికలాంగులు, అన్ని రకాలైన ఆసరా పెన్షన్లు పెంచాలని డిమాండ్ చేస్తూ జులై 22న యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రం లో నిర్వహించ తలపెట్టిన ఛలో పెన్షన్ దారుల జిల్లా సన్నాహక గర్జనకు పెన్షన్ దారులు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ తెలుగు రాష్ట్రాల్లో పెన్షన్‌లు పెరగడం వికలాంగుల హక్కుల పోరాట సమితి, ఎమ్మార్పియస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ వారి పోరాటాల ఫలితమే అని, వికలాంగులను ఇంటి వాళ్లే భారంగా భావించి దూరం పెట్టిన వారికి భరోసాగా నేను ఉంటా అని మంద కృష్ణ మాదిగ పెన్షన్ పెరగాలని పోరాటం చేసిన గొప్ప నేత అని, పెన్షన్ లను పెంచాలని ప్రభుత్వం ఇచ్చిన మాట ను నిలబెట్టుకోవాలని మానవతా కోణం లో ఆసరా లేని వారికి అండగా నిలవాలని వారు అన్నారు. ఆగస్టు 13 గర్జన విజయవంతానికి సన్నహాకంగా జులై 22న జిల్లాలో జరిగే జిల్లా సభ కు వృద్దులు వితంతులు వికలాంగులు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ప్రతి మానవతా వాది ఈ మానవీయ పోరాటానికి అండగా నిలవాలని వారు అన్నారు. నూతనంగా వి హెచ్ పి ఎస్, వృద్ధుల, వితంతువుల ఆసరా పెన్షన్ దారుల పోరాట సమితి నూతన కమిటీలు ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో విహెచ్ పేస్ కన్వీనర్ ఎరుపుల శివయ్య, మన్య లక్ష్మారెడ్డి, కుక్క కుమార్, వెంకటేష్, పాముకుంట్ల మల్లేశం, ఉపేందర్, కర్ణాకర్, కుమార్, రాములు, ఆర్మల్ రెడ్డి, శ్రీకాంత్, మంచాల నవీన్, యాదయ్య, జంగయ, సైదులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా మాధవనగర్‌లో పెద్దమ్మతల్లి బోనాలు





భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలోని మాధవనగర్‌లో పెద్దమ్మ తల్లికి బోనాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు పెద్దమ్మ తల్లికి బోనాలను సమర్పించారు. ఈ సందర్భంగా అర్బన్ బ్యాంక్ చైర్మన్ తడక రమేష్ ,మాజీ కౌన్సిలర్ గుండు మధు, భోగ భానుమతి విష్ణు, హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు భోగ గణేష్, ఉపాధ్యక్షులు కోడి చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి కాన కోటి నాగులు, సహాయ కార్యదర్శి మోషం గోవర్ధన్, కోశాధికారి అందరికోటి వెంకటేష్, దేవాలయ అధ్యక్షుడు యంబ యాదగిరి, భోగ కుమార్, ప్రధాన కార్యదర్శి బిట్ల గణేష్, కోశాధికారి అందేకోటి ధనరాజ్, సహాయ కార్యదర్శి పోట్టబర్తిని బాలరత్నం, సభ్యులు మూషం మహేష్, మిరియాల వెంకటేష్, గణేష్, కోటేశ్వర్, బోడ నారాయణ, గుండు గణేష్, బింగి సత్తయ్య అంది నాగేశ్వర్ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# అఖిలభారత యాదవ మహాసభ భువనగిరి అసెంబ్లీ అధ్యక్షుడిగా దుర్గం మచ్చేందర్ యాదవ్



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి మండల పరిధిలోని దేశ్ ముఖి గ్రామానికి చెందిన దుర్గం మచ్చందర్ యాదవ్ అఖిలభారత యాదవ మహా సభ భువనగిరి నియోజకవర్గ అసెంబ్లీ అధ్యక్షుడిగా నియామకం అయ్యారు. ఆదివారం తన నియామక పత్రాన్ని అఖిల భారత యాదవ మహా సభ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు సుక్కల సత్యం యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ గుండెబోయిన అయోధ్య యాదవ్ అందజేశారు. ఈ కార్యక్రమం లో అఖిల భారత యాదవ మహా సభ యాదాద్రి భువనగిరి జిల్లా యువజన విభాగం ప్రధాన కార్యదర్శి ఏడుమేకల అశోక్ యాదవ్, ఉపాధ్యక్షులు మాకోలు శ్రీనివాస్ యాదవ్, బక్కతట్ల జంగయ్య యాదవ్, గండు జంగయ్య యాదవ్, వెంకటేష్ యాదవ్ పాల్గొన్నారు.

# బిజెపి రాష్ట్ర రథసారథికి సన్మానం



*భువనగిరి జిల్లా బ్యూరో*

తెలంగాణ బిజెపి రాష్ట్ర అధ్యక్షులుగా నూతనంగా ఎన్నుకోబడిన ఎన్.రామచంద్రరావుని, వారి స్వగృహంలో కలిసి సన్మానం చేయడం జరిగింది అని చందుపట్ల వెంకటేశ్వరరావు తెలిపారు.

# క్రిష్టాపురం అటవీ ప్రాంతంలో మహిళా మృతదేహం లభ్యం

## – ఖమ్మం జిల్లా వాసిగా గుర్తింపు



చింతలపాలెం, మేజర్‌న్యూస్ ః మండలంలోని క్రిష్టాపురం గ్రామ పరిధిలోని అటవీ ప్రాంతంలో మహిళా మృతదేహం ఆదివారం సంచలనం సృష్టించింది. ఖమ్మం జిల్లా కొణిజర్ల మండల పోలీసుల విచారణలో ఇక్కడ హత్య చేసినట్టు తేలడంతో చింతల పాలెం పోలీసుల సహకారంతో ఘటన స్థలానికి చేరుకుని విచారణ ప్రారంభించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మృతురాలు ఖమ్మం జిల్లా కామేపల్లి మండలం టేకులతండాకు చెందిన భూక్యా అసలీ(33) గా గుర్తించారు. అసలీ భర్త శివలాల్‌ను విడిచి పిల్లలతో కొణిజర్ల మండలం విక్రంపురి గ్రామంలో జీవిస్తుంది. అక్కడ మదన్ అనే వ్యక్తితో సహజీవనం చేస్తుంది. అయితే ఇటీవల వీరి మధ్య ఏర్పడిన మనస్ప ర్ధలతో మదన్ ఆమెను చంపేందుకు కుట్రపన్నాడు. అసలీని చంపేందుకు తన స్నేహి తులైన ఇద్దరిని సుపారి మాట్లాడి హత్యకు పురమాయించాడు. వాళ్లిద్దరూ అసలీకి మాయమాటలు చెప్పి క్రిష్టాపురం అటవీ ప్రాంతంలోకి తీసుకవెళ్లి తమలపాకులో విషపదార్థం పెట్టి చంపారు. అసలీ కనిపించడం లేదంటూ ఆమె కుటుంబ సభ్యులు ఐదు రోజుల క్రితం కొణిజర్ల పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు మదన్‌ను తమదైన శైలిలో విచారించగా హత్య ఉదందం బయటపడింది.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



చిట్యాల, మేజర్‌న్యూస్ : కట్టంగూరు మండలం ఇస్మాయిల్‌పల్లి గ్రామానికి చెందిన మాథ నర్సింహ్మా సెంట్రింగ్ పని కోసం మునుగోడుకు వెళ్లి తిరుగు ప్రయాణంలో నార్కట్‌పల్లికి వస్తుండగా మార్గమధ్యంలో ఎల్లికట్టే గ్రామ శివారులో అశోక్ లీలాండ్ డ్రైవర్ అజాగ్రత్తగా నడుపుతూ ద్విచక్ర వాహనానికి ఢీ కొట్టగా తలకు బలమైన గాయం కాగా ఎల్.బి.నగర్ కామినేని హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ శనివారం రాత్రి మృతి చెందగా మృతుని కుమారుని పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మామిడి రవికుమార్ తెలిపారు.

# షార్ట్ సర్క్యూట్‌తో నగదు దగ్ధం



చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల మండలంలోని చిన్నకాపర్తి గ్రామంలో ఆదివారం షార్ట్ సర్క్యూట్ తో నకిరేకంటి గణేష్ ఇల్లు కాలిపోవడంతో ఇంటిలోని సామాగ్రితో పాటు చిట్టి ఎత్తిన డబ్బులు బ్యాగులో పెట్టిన రెండు లక్షల యేనబై వేల నగదు కాలిపోయినట్లు బాధితుడు గణేష్ తెలిపారు. నిరుపేద కుటుంబానికి చెందిన గణేష్‌ను ప్రభుత్వం ఆదుకోవాలని అభిప్రాయపడుతున్నారు.

# తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు

## 11 మంది వ్యక్తుల పై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు

## చింతపల్లి ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి



చింతపల్లి, మేజర్‌న్యూస్ : తాగి వాహనాలు నడిపిన మైనర్లకు వాహనాల ఇచ్చిన మోటార్ వెహికల్ చట్టాలు ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని చింతపల్లి ఎస్సై ముత్యాల రామ్మూర్తి అన్నారు. ఆదివారం సాయంత్రం గోడకొండ్ల రిజర్వాయర్ వద్ద వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ తమ సిబ్బందితో స్పెషల్ డ్రైవ్ నిర్వహించగా 11 మంది వ్యక్తులపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదు చేశామని తెలిపారు. అదేవిధంగా ప్రతి వాహనదారుడు హెల్మెట్ ధరించాలని, కారు నడిపేవారు సీట్ బెల్ట్ ధరించాలని, ప్రతి ఒక్కరూ ఆర్‌సి, ఇన్సూరెన్స్ సంబంధించి పత్రాలు చూపించాలని ఆయన వాహనదారులకు సూచించారు. పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# సామాజిక సమైక్యతకు పీర్ల పండుగ ప్రతీక

## – గట్టుప్పల కాంగ్రెస్ మండల పార్టీ ఉపాధ్యక్షులు రావుల రమేష్

## – వెల్మకన్నెలో ఘనంగా పీర్ల పండుగ వేడుకలు



మునుగోడు, మేజర్‌న్యూస్ : సామాజిక సమైక్యతకు ప్రతీక పీర్ల పండుగ అని గట్టుప్పల కాంగ్రెస్ మండల పార్టీ ఉపాధ్యక్షులు రావుల రమేష్ (రవి) అన్నారు.శనివారం రాత్రి మునుగోడు నియోజకవర్గం గట్టుప్పల మండల వెల్మకన్నె గ్రామంలో పీర్ల పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై ముస్లిం సోదరులతో కలిసి పండుగ ఆనందాన్ని పంచుకున్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ హిందూ, క్రిస్టియన్, ముస్లిం సోదరులు కలిసి ఈ పండుగలో భాగస్వాములు కావడం సంతోషంగా ఉందన్నారు. శాంతి, ఐక్యత, సహన స్ఫూర్తితో జీవించమని పిలుపునిచ్చారు.పలువురు మత పెద్దలు భక్తులకు ఉపదేశాలు ఇచ్చారు.ప్రార్థనలు నిర్వహించి, సామూహిక భోజనాలు ఏర్పాటు చేశారు. మత పరమైన చింతనలకు ప్రాధాన్యత ఇచ్చారు. ప్రత్యేక ప్రార్థనలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరై ధార్మికంగా ఆచరణలు చేపట్టారు.ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అధికారులు మాకు న్యాయం చేయండి

## – చిన్నారులతో కలిసి కుటుంబం కన్నీటి రోదన

## – ఆర్డీఓ ఇచ్చిన ఆర్డర్‌ను అధికారులు పునఃపరిశీలించాలి : బాధితుడు



మునుగోడు, మేజర్‌న్యూస్ : అధికారులు మాకు న్యాయం చేయండి అని చిన్నారులతో కలిసి కుటుంబం సభ్యులు కన్నీటి రోదన చేసిన ఘటన ఇటీవల మండల వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. వివరాల్లోకి వెళ్ళితే మునుగోడు మండలం సింగారం గ్రామానికి చెందిన ఓ మాజీ సర్పంచ్ ఇల్లుని కూతురు పేరు మీద గిఫ్ట్ డీడ్ చేసి తమను పట్టించుకోవడం లేదనీ తన ఇల్లు తనకి ఇప్పించాలని కొడుకుపై చండూరు ఆర్డిఓకి తప్పుడు పిర్యాదు చేశారనీ కుమారుడు ఆదివారం పాత్రికేయుల సమావేశంలో ఆరోపించారు.నేను,నా తల్లిదండ్రులు,చెల్లెలు 2018లో తాము ఉమ్మడిగా నివాసం ఉంటున్న ఇంటిని నాకు తెలియకుండా గిఫ్ట్ డీడ్ చేయడం జరిగిందన్నారు. ఇటీవల నా తండ్రి ఇల్లు తనదేనని చండూరు ఆర్డిఓకి తప్పుడు ఫిర్యాదు ఇచ్చి ఇల్లు ఖాళీ చేయాలని ఆర్డర్ తీసుకున్నాడని ఆరోపించారు.28 సంవత్సరాలుగా ఉమ్మడిగా నివాసం ఉంటున్న ఇంటిని తన తండ్రి తనకు తెలియకుండా చెల్లెలుకు పెళ్లికి ముందే గిఫ్ట్ డీడ్ చేయడమే కాకుండా పోలీసుల ద్వారా ఇబ్బందుల గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్నపిల్లలు ఉన్నారని చెప్పిన వినకుండా పదేపదే పోలీస్ స్టేషన్ కు పిలిపించి ఇల్లు ఖాళీ చేయాలని ఒత్తిడి చేస్తున్నారని వాపోయారు.ఇట్టి ఈ విషయంపై నేను నల్గొండ జూనియర్ సివిల్ కోర్టును ఆశ్రయించడంతో కోర్టు %ూూ చీూ%.244/2025 ద్వారా నోటీస్‌లు వారికి అందజేశారని తెలిపారు.ఇట్టి కేస్ కోర్టులో పెండింగ్ లో ఉన్నదన్నారు. కోర్టు ఇచ్చిన నోటీస్ కాపీలు,ఆర్డీవో ఇచ్చిన ఆర్డర్ ను జిల్లా కలెక్టర్ కు అప్పీలు చేశామన్నారు. చండూరు ఆర్డీఓ ఇచ్చిన ఆర్డర్ ను జిల్లా అధికారులు పునఃపరిశీలించి రద్దు చేసి,వాస్తవాలు విచారించి తమకు న్యాయం చేయాలని కోరారు.అదే విధంగా నా తండ్రి నుండి నాకు దక్కాల్సిన ఆస్తులను ఇప్పించాలని అధికారులను వేడుకుంటున్నారు.

# శ్రీ వేంకటేశ్వర స్వామి వారి నిత్య కళ్యాణ మహోత్సవం

<u>భువనగిరి జిల్లా బ్యూరో</u>

కలియుగ ప్రత్యక్ష దైవమైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతః కాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించడం జరిగింది. సుప్రభాతసేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు, ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువుతీరినట్టి గోపృష్ట దర్శనాన్ని చేయించడం జరిగింది. 5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్ఛారణలతో సువర్ణ బిందె తీర్థమును బంగారుబావి నుండి తీసుకువచ్చారు. స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో ఈరోజు శ్రీ వేంకటేశ్వర స్వామి వారి జన్మ నక్షత్రం అయినా శ్రావణ నక్షత్రం సందర్భంగా గిరి ప్రదక్షిణ నిర్వహించడం జరిగింది భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఉదయం 7 గంటలకు అనంతనామధేయుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి సహస్ర నామార్చన సేవను నిర్వహించారు.స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో లోక కళ్యాణం కొరకు సుదర్శన నరసింహా హవనం నిర్వహించారు. ఉదయం 10:30 లకు జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి మరియు సువర్ణభరిత వజ్రాభరణాలతో,సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి అర్చక స్వాములు స్వామివారి విశిష్ట కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా ఈరోజు సుమారు 5000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి జన్మ నక్షత్రం అయినా శ్రావణ నక్షత్రం సందర్భంగా ఈ రోజు సాయంత్రం 6:30కి స్వామివారి రథోత్సవ సేవ ఆదిమధ్యాంతరహితుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో రథం పై శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీ స్వామివారికి రథోత్సవ సేవను ఘనంగా నిర్వహించారు.స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు.

# ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై దాడికి ఖండన



మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : హైదరాబాదులో బీసీ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పై దాడి చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నామని మిర్యాలగూడలో బీసీ యువజన సంఘం సమావేశంలో బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ మాట్లాడుతూ బిసి ఎమ్మెల్సీ అయినటువంటి తీన్మార్ మల్లన్న పై బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కవిత అనుచరులు క్యూ న్యూస్ కార్యాలయం పై ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పై దాడి చేయడాని రాష్ట్ర బీసీ సమాజమంతా తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. అలాగే మల్లన్న గన్మెన్లపై విచక్షణ రహితంగా దాడి చేసిన తెలంగాణ జాగృతి గుండాలపై పోలీసు వారు కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. బీసీ సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పై దాడి చేసిన వారిని తక్షణమే గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోకపోతే మాత్రం బీసీలు తిరగబడే అవకాశం కూడా ఉంటుంది తెలంగాణ రాష్ట్రంలో బీసీలు సహనం కోల్పోతే. కవిత బయట తిరిగే అవకాశం కూడా ఉండదని ఆయన హెచ్చరించారు కాబట్టి కార్యాలయంపై మల్లన్న వ్యక్తిగత సిబ్బంది పై దాడి చేసిన వారందరిపై కఠిన చర్యలు తీసుకోకపోతే మాత్రం బీసీ లందరూ పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో.. దాసరాజు జయరాజ్, యుద్ధం రాజు, నాయిని భాస్కర్, గంగాధర్, అంజి గౌడ్, ఉపేందర్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

***మిర్యాలగూడ టౌన్ :*** తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో గల మేడిపల్లిలో



ఉన్న బీసీ బిడ్డ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై అతనికి చెందిన క్యూ న్యూస్ ఆఫీస్ పై భౌతిక దాడి చేసిన జాగృతి కార్యకర్తలు, ఎమ్మెల్సీ కవిత అనుచరుల మీద తక్షణమే తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ పరమైన కఠినమైన చర్యలు తీసుకోవాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ఈ సందర్భంగా మీడియా సమావేశంలో ఖండిస్తూ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా లింగంగౌడ్ మాట్లాడుతూ క్యూ న్యూస్ ఆఫీస్ పై జాగృతి గుండాలు భౌతిక దాడి చేసి ఆఫీసులోని విలువైన సామాగ్రి ధ్వంసం చేయడమే కాకుండా అక్కడ ఉన్నటువంటి సిబ్బందినీ భయభ్రాంతులకు గురిచేసి ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై వారి అంగరక్షకులపై భౌతిక దాడి చేసిన చట్ట వ్యతిరేక చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలియజేయడం జరిగింది. బడుగు, బలహీన వర్గాల గొంతుక వినిపించే న్యూస్ ఛానల్ పై భౌతిక దాడి చేయడం అంటే రెండు కోట్ల మంది బీసీ బిడ్డల మీద దాడి చేయడమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో అతనితో పాటుగా బీసీ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టెకోలు దీపెందర్, ఎలిజాల వెంకటేశ్వర్లు, శేరి రవీందర్, సురేందర్, అనిల్ కుమార్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత



భూదాన్‌పోచంపల్లి, మేజర్ న్యూస్ : భూదాన్‌పోచంపల్లి మండల పరిధిలోని ఇంద్రియాల గ్రామానికి చెందిన మాకోలు లచ్చమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆదివారము వారి కుటుంబ సభ్యులను మాజీ సర్పంచ్ బండి కృష్ణ పరామర్శించి బండి దయాకర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రూ.5000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉడుతల వాసుదేవ్, మకోలు రఘునందన్, మకోలు బాలయ్య, మకోలు శంకరయ్య, మకోలు స్వామి, మకోలు మల్లేష్, మకోలు వెంకటేష్, బోయిని గండయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల్లో పోటీ తత్వం పెరగాలి

- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

- సొంత డబ్బులతో గదుల నిర్మాణం, బాత్రూం సౌకర్యం ఏర్పాటుకు ఆదేశాలు

- హర్షం వ్యక్తం చేసిన మర్రిగూడ కస్తూర్బా బాలికల పాఠశాల విద్యార్థులు



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల్లో పోటీ తత్వం పెరగాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన మర్రిగూడ మండల కేంద్రంలో ఉన్న కస్తూర్బా బాలికల పాఠశాలను సందర్శించారు. పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన మొదటి ద్వితీయ తృతీయ ర్యాంకులకు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి నగదు బహుమతులను అందజేశారు. 2025-2026 విద్యా సంవత్సరంలో ప్రైవేటు కార్పోరేట్ పాఠశాలలకు దీటుగా పదవ తరగతిలో మొదటి స్థానం వచ్చిన వారికి 25000, రెండవ స్థానానికి 15000, మూడో స్థానానికి 10000 వేల రూపాయలు నగదు బహుమతి పెంచుతానని విద్యార్థులకు హామీ ఇచ్చారు. సరైన మౌలిక వసతులు లేకపోవడంతో విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులకు ఎదుర్కొంటున్నామని ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోగా తన సొంత డబ్బులతో పాఠశాలకు కావలసిన గదిల నిర్మాణం, బాత్రూం నిర్మించి ఇస్తానని విద్యార్థులకు ఆయన హామీ ఇచ్చారు. నిర్మాణ పనులు వెంటనే చేపట్టాల్సిందిగా తన వ్యక్తిగత ఇంజనీర్లకు ఆదేశించారు. నేటి నుండే ఈ పనులు వేగవంతం చేయాలని ఆయన అధికారులకు సూచించారు. పది సంవత్సరాలుగా ఇరుకు గదుల్లో ఇబ్బందులకు గురైన విద్యార్థులు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ఇచ్చిన హామీతో విద్యార్థులు ఆనందంతో పోటీపడి ఆయనతో కరచలనం చేశారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెన్నమనేని రవీందర్ రావు, మండల అధ్యక్షుడు రాందాస్ శ్రీనివాస్, సీనియర్ నాయకులు రాపోలు యాదగిరి, మాజీ జెడ్పిటిసి పాశం సురేందర్ రెడ్డి, మహేశ్వరం సతీష్ , మర్రిగూడ మాజీ సర్పంచ్ మాస నిలిమ చంద్రశేఖర్, పాల్వాయి అనిల్ రెడ్డి, మహిళా యువ నాయకురాలు మెండు దీపిక రెడ్డి, మాతంగి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం



హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ః అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చక్కర వీరారెడ్డి, మాజీ ఎంపిటిసి ముడెం గోపిరెడ్డిలు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని వేపలసింగారం గ్రామంలో షేక్ బాబుకు సిఎం సహాయనిధి ద్వారా మంజూరైన రూ. 36వేల చెక్కును వారు అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ బూసిపల్లి మల్లారెడ్డి, పిఏసిఎస్ డైరక్టర్ చక్కర వీరమోహన్‌రెడ్డి, రామాలయ మాజీ చైర్మన్ చక్కర రాంబాబురెడ్డి, మాజీ పిఏసిఎస్ డైరక్టర్ మాలోతు వెంకన్న, షేక్ ముబీన్ పాల్గొన్నారు.

# నియోజకవర్గం పై పోచమ్మ తల్లి ఆశీస్సులు

- మాజీ ఎమ్మెల్యే శేఖర్ రెడ్డి

<u>భువనగిరి జిల్లా బ్యూరో</u>



భువనగిరి పట్టణంలో కుమ్మరి వాడలో బోనాల పండుగ సందర్భంగా మాజీ కౌన్సిలర్ తాడూరి బిక్షపతి ఆధ్వర్యంలో భువనగిరి మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డికి స్వాగతం పలకడం జరిగింది. పైళ్ల శేఖర్ రెడ్డి కుమ్మర్ల పోచమ్మ తల్లి ఆలయానికి విచ్చేసి పోచమ్మ తల్లిని దర్శించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోచమ్మ తల్లి ఆశీర్వాదంతో నియోజకవర్గ ప్రజలు ఎల్లప్పుడు సుఖ సంతోషాలతో ఉండాలని అందరికీ అంతా మంచి జరగాలని ఈ బోనాల పండుగను అందరూ భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఎన్నబోయిన ఆంజనేయులు, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి , మాజీ కౌన్సిలర్ వెల్దుర్తి రఘునందన్, నాయకులు తాడేం రాజశేఖర్, కాలరు లక్ష్మణ్, ర్యాకల శ్రీనివాస్, అశోక్, సుభాష్, సురేష్ యాదవ్, నితీష్, సూరజ్, యాస సంతోష్, ఇండ్ల శ్రీను, సైదులు, శివకుమార్, విక్రమ్, కుమ్మరి కుల సభ్యులు కిష్టయ్య, చంద్రయ్య, బాలసతయ్య, సత్యనారాయణ, తడూరి అంజయ్య, బాలశంకర్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నేరడుగొమ్ము, మేజర్‌న్యూస్ : నేరడుగొమ్ము మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థులు వాళ్ళు చదువుకున్న పాఠశాలలో సమావేశం అయ్యి వాళ్ళు అందరు ఒక దగ్గర కలవడం చాలా సంతోషంగా ఉందని చెప్పారు. ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు వేదికని అలంకరించిన తర్వాత జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం కార్యక్రమం ప్రారంభించారు. వాళ్ళు చదువుకున్న బడిలో వాళ్ళు గడిపిన గత స్మృతులు నెమరు వేసుకుంటు గడిపారు. వాళ్ళు బడిలో ఉపాధ్యాయులతో వాళ్ళకు ఉన్న మధుర క్షణాలను గుర్తు చేసుకున్నారు.ఈ సమావేశం ఏర్పాటు చేసినందుకు ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు హాజరై సంతోషం వ్యక్తం చేశారు.పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు మాట్లాడిన అనంతరం పూర్వ విద్యార్థులందరు కలిసి ఉపాధ్యాయులందరిని ఘనంగా సత్కరించారు.తదనంతరం ఆటపాటలతో అలరించారు. ఈ యొక్క కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు హెచ్ఎం నర్సింహా రావు, యల్లయ్య,తాక్ర,యాదయ్య, వెంకటలక్ష్మి, మేరీ, విజయ, యాదగిరి గౌడ్,ప్రవీణ్,శంకర్ గౌడ్, పూర్వ విద్యార్థులు సుధాకర్, అంజనేయులు, బాలకృష్ణ, భాస్కర్, నరేష్, రవి, గోపాల్, శ్రీశైలం, సురేష్, లోక్య,అంజమ్మ,పద్మ,మంజుల,రామంజ,నీలమ్మ,రాజేశ్వరి, స్వాతి పాల్గొన్నారు.





## మానసిక ఉల్లాసంతో పాటు బాడీ ఫిట్నెస్‌కి ఓపెన్ జిమ్





యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : మానసిక ఉల్లాసంతో పాటు బాడీ ఫిట్నెస్‌కి ఓపెన్ జిమ్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య.యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టలో యాదాద్రి వాకర్స్ అర్బన్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ వద్ద ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ ప్రారంభించారు. మానసిక ఉల్లాసానికి ఎంతగానో దోహదపడుతుందాని అడగగానే ఓపెన్ జిమ్ ఏర్పాటు చేశామన్నారు. యాదాద్రి వాకర్స్ అసోసియేషన్‌కి ఇంకా కావాల్సిన సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. వాకర్స్ అసోసియేషన్కిఅండగా ఉంటామన్నారు. మార్నింగ్ వాకింగ్ చేసే వాకర్స్ అసోసియేషన్ సభ్యులకు అవసరమైన ఫుడ్ కోసం ఫుడ్ స్టాల్ ఏర్పాటు చేస్తామన్నారు. వాకర్స్ అసోసియేషన్ సభ్యులకు కావాల్సిన సౌకర్యాలు ఏర్పాటు చేస్తామన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : ప్రజా పాలనలో అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఇల్లు ఇస్తామన్నారు. ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య వచ్చే నాలుగు సంవత్సరాల కాలంలో ఇల్లు లేని నిరుపేద ఉండొద్దనేదే ప్రజా ప్రభుత్వ లక్ష్యం అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టలో మార్నింగ్ వాక్ కార్యక్రమం నిర్వహించారు. మార్నింగ్ వాక్‌లో భాగంగా యాదగిరిగుట్ట మున్సిపల్ పరిధిలో నిర్మాణంలో ఉన్న ఇండ్లను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. యాదాద్రి వాకర్స్ అర్బన్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ వద్ద ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ ప్రారంభించారు. ఇండ్ల నిర్మాణ పురోగతిని అడిగి తెలుకున్నారు.వార్డులో ఉన్న సమస్యలను తెలుసుకున్నారు. సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా 4లక్షల50 వేల ఇండ్లు మంజూరు చేశామన్నారు. ఇంటి నిర్మాణాని బట్టి దశల వారిగా ప్రతి సోమవారం లబ్ధిదారుల ఖాతాలో డబ్బులు జమ చేస్తున్నామన్నారు. లబ్ధిదారులు త్వరితగతిన ఇండ్లు పూర్తి చేయాలన్నారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ఎలాంటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణం తో పేదోడి సొంతింటి కల నెరవేరిందన్నారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం




నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ ః లయన్స్‌క్లబ్ నేరేడుచరలో వారి ఆధ్వర్యంలో ఆదివారం జాన్‌పహడ్ గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు.సూర్యాపేట లయన్ కంటి ఆసుపత్రి వైద్య బృందం సహకారంతో రోగులకు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి శస్త్రచికిత్సలు చేశారు. ఈ సందర్భంగా లయన్స్‌క్లబ్ డ్రిస్టిక్ చైర్‌పర్సన్లు బట్టు మధు, చల్లా ప్రభాకర్‌రెడ్డిలు మట్లాడుతూ నిరుపేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలదించేందుకు కృషి చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో షేక్ యూసూఫ్, సరికొప్పుల నాగేశ్వరరావు, బంగారు స్వాతి, బాణాల వీరేందర్‌చారి, బాల వెంకటేశ్వర్లు,చారి, లయన్ కంటి ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## మున్సిపాలిటిలో డ్రైనేజీలు వీధిలైట్లు ఏర్పాటు చేయాలి



నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ ః మున్సిపాలిటిలో డ్రైనేజీలు, వీధిలైట్లు ఏర్పాటు చేయాలని బిజెపి పట్టణ కమిటీ అధ్యక్షులు కొణతం నాగిరెడ్డి అధికారులను కోరారు. పార్టీ గావ్ ఛలో ఘర్ ఛలో ప్రోగ్రాంలో భాగంగా బిజెపి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నాయకులు మున్సిపాలిటి పరిధిలోని 11వ వార్డులో వీధులను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా నాగిరెడ్డి మాట్లాడుతూ సరస్వతీ శిశుమందిర్ దగ్గరలోని చర్చిరోడ్డులో డ్రైనేజీ లేకపోవడం వలన ఇండ్లలోని వృథానీరు ఖాళీ స్థలాల్లోకి నిల్వ ఏర్పడి మురికి కూపంగా మారాయి. దీంతో పందులు చేరి మరింత మురికి కూపంగా మారాయని, అక్కడ దోమలు పెరిగి ప్రజలు జ్వరాలు, ఇతర జబ్బులతో ఇబ్బంది పడుతున్నారన్నారు. ఎమున్సిపాలిటిలో గ్రంథాలయానికి సరైన భవనం లేకపోవడంతో పాఠకులు ఇబ్బంది పడుతున్నారని ఆయన అన్నారు. వెంటనే గ్రంథాలయానికి నూతన భవనం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు బాల వెంకటేశ్వర్లు, ఏమిరెడ్డి శంకర్‌రెడ్డి, కాలం నాగయ్య, జూలూరి అశోక్,గంధం శావయ్య, పుల్లెంల సైదులు పాల్గొన్నారు.

## మంత్రి ఉత్తమ్ సహకారంతో సిఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

గరిడేపల్లి, మేజర్‌న్యూస్ ః రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి సహకారంతో మండలంలోని రాయినిగూడెం గ్రామంలో ఆదివారం మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు రామాంజీగౌడ్, మాజీ ఎంపిటిసి బాల్దూరి సందీప్‌లు పలువురు లబ్ధిదారులకు మంజూరైన రూ.3లక్షల67వేల విలువగల సిఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఎం సహాయనిధి పథకం పేదలకు వరం లాంటిదన్నారు. కార్యక్రమంలో గుండు గురవమ్మ, గుండు గురవయ్య, గుండు అశోక్, గుండు నరేష్, దోసపాటి సుధాకర్, గుండు సైదులు, అమరారపు కర్ణాకర్, అమరారపు బాబు, గుండు మహేష్, మేకపోతుల రాంబాబు, కోల నాగరాజు, పాశం పుల్లయ్య, కట్టెకోల కోటేష్, కోల నగేష్, కారింగుల మురళి,బాబు, గూడెపూరి గోపి, రాచమల్ల ముత్తయ్య పాల్గొన్నారు.



## అంబేద్కర్ కమిటీ ఆధ్వర్యంలో బియ్యం పంపిణీ



హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ః స్థానిక తిలక్‌నగర్‌కు చెందిన బ్యాండ్ కళాకారుడు కొమ్ము బాలరాజు ఇటీవల మృతి చెందడం జరిగింది. ఆదివారం అంబేద్కర్ కమిటీ అధ్యక్షుడు కోలపూడి యోహాన్ ఆధ్వర్యంలో బాలరాజు కుటుంబానికి 25 కేజీల బియ్యాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ కమిటీ ఏర్పడిన నాటి నుండి నేటి వరకు అందరికి ఆదర్శంగా నిలవాలనే ఉద్దేశంతో నిరుపేదలకు సహాయ సహకారాలు అందచేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అంబేద్కర్ కమిటీ సభ్యులు కోలపూడి దయాకర్, మామిడి ఇమ్మానుయేలు, కుడితొట్టి ఇర్మియ, కోలపూడి యేసురత్నం, కోలపూడి కళ్యాణ్, దగ్గుపాటి బాబురావు, మామిడి వసంత్‌కుమార్, మామిడి బెంజిమెన్, వెంకటేశ్వర్లు, డేవిడ్ పాల్గొన్నారు.

## పెన్షన్‌దారుల సన్నాహక గర్జన విజయవంతం చేయండి



ఆత్మకూర్(ఎం), మేజర్‌న్యూస్ ః పెన్షన్‌దారుల సన్నాహక గర్జనను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు, ఎంఎస్‌పి జిల్లా అద్యక్షులు నల్లచంద్రస్వామి మాదిగ, వీహెచ్‌పిఎస్ జిల్లా కార్యదర్శి లోడి ధనుంజయ గౌడ్‌లు పిలుపునిచ్చారు. ఆదివారం మండల పరిధిలోని పల్లెర్ల గ్రామంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆసరా పెన్షన్‌దారుల పోరాట సమితి సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశం దండు గోపాల్, అంబోజు జానకి అధ్యక్షతన జరిగిన సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగులు, వృద్ధాప్య, వితంతువులు అన్ని రకాలైన ఆసరా పెన్షన్లు పెంచాలని డిమాండ్ చేస్తూ జూలై 22న యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో నిర్వహించ తలపెట్టిన ఛలో పెన్షన్‌దారుల జిల్లా సన్నాహక గర్జనకు పెన్షన్‌దారులు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ తెలుగు రాష్ట్రాల్లో పెన్షన్‌లు పెరగడం వికలాంగుల హక్కుల పోరాట సమితి, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పోరాటాల ఫలితమే అని గుర్తు చేశారు. ఆగష్టు 13న గర్జన విజయవంతానికి సన్నాహకంగా జూలై 22న జనగామ జిల్లాలో జరిగే జిల్లా సభకు పెన్షన్‌దారులు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దండు యాదగిరి ముదిరాజ్, సంగి యాదమ్మ, ఏనుగు సత్తిరెడ్డి, కోడిత్యాల జనార్ధన్‌గుప్తా, ఏలూరి సిద్ధిరాములు, ఏనుగు లక్ష్మారెడ్డి, వస్తుపుల సోమయ్య మాదిగ, జమ్ముల నర్సిరెడ్డి, మద్దికుంట గోపాల్, తాడూరి సాయిలు, మందుల లింగస్వామి మాదిగ, మేడి రామ్‌లక్ష్మణ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ప్రజావాణి రద్దు

### జిల్లా కలెక్టర్



సూర్యాపేట కలెక్టరేట్, మేజర్‌న్యూస్ ః సూర్యాపేట జిల్లాలో సోమవారం తిరుమలగిరిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఉన్నందున సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజా వాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తేజస్‌నంద్‌లాల్ పవార్ ఒక ప్రకట నలో తెలిపారు. అధికారులు అందరూ ముఖ్యమంత్రి పర్యటనలో పాల్గొనాల్సి ఉన్నందున ప్రజావాణి రద్దు చేస్తున్నట్లు వివరించారు. ప్రజలందరూ దీనిని దృష్టిలో పెట్టుకుని కార్యాలయానికి రావొద్దని కోరారు.

# స్థానిక సంస్థ ఎన్నికలకు సిద్ధం కావాలి

### - టిఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలి

### - రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడంలో పూర్తిగా విఫలం

### - స్థానిక సంస్థలలో భువనగిరి ఖిలా పై టిఆర్ఎస్ జండా ఎగరవేస్తాం

*భువనగిరి జిల్లా బ్యూరో*




వచ్చే స్థానిక సంస్థలు ఎన్నికల్లో యాదాద్రి భువనగిరి జిల్లాలో అన్ని జడ్పిటిసిలు గెలిచి జడ్పిటిసి పీఠం చేసుకుని,బిఆర్ఎస్ పార్టీ జెండాను ఎగరవేస్తామని జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి అన్నారు. ఆయనతో పాటుగా మాజీ ఎమ్మెల్యేలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, పైల శేఖర్ రెడ్డి, బూడిద బిక్షమయ్య గౌడ్, ఏనుగుల రాకేష్ రెడ్డి, కల్లూరి రామచంద్ర రెడ్డి, ల తో కలిసి జిల్లా కేంద్రంలోని జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో గులాబ్ నేతలు మాట్లాడుతూ అబద్ధపు పునాదుల మీద కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. వచ్చిన నాటి నుంచి నేటి వరకు ఈ ఒక్క హామీని కూడా అమలు చేయలేదని విమర్శించారు.మాజీ సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసి, గ్రామాలలో అన్ని సౌకర్యాలు నర్సరీ హరితహారం మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ,డంపింగ్ యార్డులు, వైకుంఠధామాలు, పల్లె ప్రకృతి వైనం, రైతు వేదికలు నిర్మాణాలు చేపట్టి గ్రామాలను స్వర్గ ధామాలుగా చేసిన ఘనత బిఆర్ఎస్ పార్టీకే దక్కిందన్నారు. కాంగ్రెస్ పార్టీ సీఎం కేసీఆర్ ను విమర్శించకుండా ఏ ఒక్క మాట కూడా మాట్లాడని పరిస్థితి నెలకొందని, సీఎం రేవంత్ రెడ్డి కలలో కూడా కేసీఆర్ ని తలచుకొని ఉలిక్కిపడుతున్నారని విమర్శించారు. తెలంగాణ ఉద్యమ నాయకునిగా ఉద్యమ కాలంలో తెలంగాణ ప్రతి గ్రామాన్ని తిరిగి ప్రతి సమస్యను తెలుసుకొని వాటిని పరిష్కరించాడని అన్నారు. రాష్ట్రాన్ని పాలించమని అధికారం ఇస్తే , అప్పులు ఉనాయి డబ్బులు లేవని చెప్పడం పరిపాల చాతగాని తనమని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో సర్పంచ్ ,ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని చిత్తుచిత్తుగా ఓడించాలని పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గ్రామాలను ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని, యాదాద్రి భువనగిరి జిల్లాకు గోదావరి జిల్లాల దిక్కు అన్నారు. కాలేశ్వరం ప్రాజెక్టులో ఒక భాగమైన మేడిగడ్డను పట్టుకొని ప్రాజెక్టు కూలిపోయిందని ప్రచారం చేసి ఉండనీటిని సముద్రం పాలు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కన్నపల్లి పంప్ హౌస్ను మంచి రోజు రెండు టీఎంసీలు నీటిని మల్లన్న సాగర్,, కొండపోచమ్మ రిజర్వాలకు తరలించడం ద్వారా బస్వాపూర్ రిజర్వాయర్ కి నీళ్ళు చేరడంతో భువనగిరి , ఆలేరు నియోజకవర్గాలకు సాగునీటి కొరత తీరుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ ఇన్చార్జి క్యామ మల్లేష్, మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్, రాష్ట్ర నాయకులు రాకేష్ రెడ్డి, కల్లూరి రామచంద్ర రెడ్డి, జిల్లా నాయకులు సుబ్బురు బీరు మల్లయ్య, తోటకూర అనురాధ , కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏఐఎస్ఎఫ్ నాయకులపై బీజేపీ, సంఘ్ పరివార్ దాడులను ఖండించాలి

### - దాడికి యత్నించిన బీజేవైఎం దుండగులను అరెస్ట్ చేయాలి

### - ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఉప్పుల శాంతి కుమార్

*భువనగిరి జిల్లా బ్యూరో*




హైద్రాబాద్ నాగోల్, బండ్లగూడలోని నవ చేతన విజ్ఞాన కేంద్రంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ శిక్షణా తరగతుల సందర్భంగా పాలస్తీనా పై ఇజ్రాయెల్, అమెరికా చేస్తున్న మారణకాండను ఆపాలని డిమాండ్ చేస్తూ నవ చేతన విజ్ఞాన కేంద్రం రోడ్డు ముందు నిరసన కార్యక్రమం చేపడితే, దుష్ట బీజేపీ దాని అనుబంధ సంఘం అయిన బీజేవైఎం దుండగులు అక్రమంగా, దుర్మార్గంగా ఏఐఎస్ఎఫ్ నాయకులను నిరసన చేయకుండా అడ్డుకోవడం అప్రజాస్వామికమని, ప్రజాస్వామ్యయుతంగా నిరసన తెలిపే హక్కును అడ్డుకున్న సంఘ్ పరివార్ దుండగులను అరెస్ట్ చేయాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య(ఏఐఎస్ఎఫ్) జిల్లా కార్యదర్శి ఉప్పుల శాంతి కుమార్ డిమాండ్ చేశారు. బీజేవైఎం దుండగులు దాడిని నిరసిస్తూ ఆదివారం జిల్లా కేంద్రం ప్రిన్స్ కార్నర్లో ఏఐఎస్ఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా సమితి ఆధ్వర్యంలో మోకాళ్లపై నిలుచొని నిరసన తేలిపారు. ఈ సందర్భంగా శాంతి కుమార్ మాట్లాడుతూ బీజేపీ దాని అనుబంధ సంఘాలు నీచ పన్నాగాలకు తెరలేపారని ధ్వజమెత్తారు. ప్రపంచ శాంతిని కోరుకునే కమ్యూనిస్టు పార్టీ సంఘాలపై విషాన్ని వెదజల్లి ఇబ్బందులకు గురిచేయాలని, ఆర్ఎస్ఎస్ భావజాలాన్ని అమలుచేయాలనే నీచ సంస్కృతికి ఆజ్యం పోస్తున్నదని ధ్వజమెత్తారు. ప్రజాస్వామ్యయుతంగా నిరసన చేసే హక్కును అడ్డుకోవడం బీజేపీ అజెండానా అని ప్రశ్నించారు. దాడులకు పాల్పడితే తాము చూస్తూ ఊరుకునేది లేదని, తాము కూడా ప్రతి దాడులకు పాల్పడే ధైర్యం ఉందని, కానీ రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులు గుర్తొస్తున్నాయని, అందుకే సంయమనం పాటిస్తున్నామని అన్నారు. దాడికి యత్నించిన బీజేవైఎం నేతలను గుర్తించి పోలీసులు తక్షణమే అరెస్ట్ చేయాలని లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేపడుతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వస్తుపుల అభిలాష్, జిల్లా ఉపాధ్యక్షులు సూరారం జానీ సహాయ కార్యదర్శి లోకేష్ నాయకులు నవీన్ కోమల్ బన్నీ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్‌రెడ్డితో మాట్లాడడానికి అవకాశం కల్పించాలి

### తగుళ్ళ జనార్ధన్



చివ్వెంల, మేజర్‌న్యూస్ ః ఫీజు రియంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు, 2009-10 విద్యాహక్కు చట్టం గురించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడడానికి తిరుమలగిరిలో జరగబోయే సభకు ముందు విద్యార్థి సంఘాల నాయకులకు అవకాశం కల్పించాలని జన సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు తగుళ్ళ జనార్ధన్ డిమాండ్ చేశారు. ఆదివారం సూర్యాపేట పట్టణంలోని 60 ఫీట్ల రోడ్డులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత 4 సంవత్సరాల నుండి దాదాపుగా 8 వేల కోట్ల ఫీజు రియంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు విడుదల కాక ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని అన్నారు. దీంతో విద్యార్థులు ఉన్నత చదువులు చదవలేక ఆగిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇట్టి విషయాలపట్ల ముఖ్యమంత్రితో నేరుగా మాట్లాడే అవకాశం ఇవ్వాలని అధికారులను కోరారు. సమావేశంలో పెరుగు సురేష్, లింగస్వామి, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలి

తిరుమలగిరి మేజర్ న్యూస్ ః మాజీ సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సంకేపల్లి రఘునందన్‌రెడ్డి అన్నారు. ఆదివారం నాడు మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గంలో అభివృద్ధి జరిగిందంటే కేవలం గాదరి కిషోర్‌కుమార్ కృషి అని అన్నారు. మాజీ ఎమ్మెల్యే తీసుకొచ్చిన అభివృద్ధి పనులకు నేడు స్థానిక ఎమ్మెల్యే మందుల సామెల్



కొబ్బరికాయలు కొట్టి తిరిగి ప్రారంభిస్తున్నారని ఆరోపించారు. నియోజకవర్గంలో ఏ ఒక్క కొత్త అభివృద్ధి పనులు చేయలేదని అన్నారు. ఏ అభివృద్ధి పనులు చేశారో జీవో కాపీలు బయట పెట్టాలని డిమాండ్ చేశారు. గతంలో కాళేశ్వరం ద్వారా నీళ్లు వదిలి తుంగతుర్తి నియోజకవర్గం నుండి కోదాడ వరకు నీళ్లు ఇచ్చి అధిక పంటలు పండి రైతులకు దిగుబడి వచ్చిందని అన్నారు. మాజీ సర్పంచ్‌లు, రైతులు సిఎంను కలిసే అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. లేని యెడల సభ ప్రాంగణంలో నిరసన వ్యక్తం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు ఆకుల వీరయ్య, దేవా, రవి, దూపటి రవి, మూల వెంకట్‌రెడ్డి, సురేందర్, నాని, శ్రీను, కందుకూరి బాబు, షకీల్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ మెకానిక్ మేస్త్రి కుటుంబానికి ఆర్థిక చేయూత



గరిడేపల్లి,మేజర్‌న్యూస్ః మండల పరిధిలోని కల్మల్‌చెర్వు గ్రామానికి చెందిన ట్రాక్టర్ మెకానిక్ మేస్త్రీ షేక్ సైదులు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. కల్మల్‌చెర్వు గ్రామ ట్రాక్టర్ యజమానుల యూనియన్ ఆధ్వర్యంలో ఒక లక్షా 6 వేలను సైదులు సతీమణి, కుమారుడు యాకూబిఅక్బర్‌కు అందచేశారు. అదే విధంగా మాజీ సర్పంచ్ మూలగుండ్ల విజయసీతారాంరెడ్డి సైదులు కుటుంబానికి 100 కేజీల బియ్యం అందచేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి గుండ్ల సత్య నారాయణరెడ్డి, మీసాల యోహాన్, యడవెల్లి చంద్రశేఖర్‌రెడ్డి, బచ్చలకూరి కృష్ణప్రసాద్, బొల్లగాని నాగేష్, అమరవరపు బాబు,రాములు, సుధాకర్, బొల్లగాని సైదులు, పొట్టెపంగు హుస్సేన్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

పాలకవీడు,మేజర్‌న్యూస్ః మండలంలోని మహంకాళీగూడెం గ్రామానికి చెందిన హడావత్‌కమల ఇల్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా నివాస గృహం దగ్ధమైంది. కాగా ఆదివారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా దగ్ధమైన ఇంటిని మాజీ జడ్‌పిటిసి బుజ్జిమోతీలాల్ పరిశీలించి ప్రమాద కారణాలను బాధిత కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకుని వారి ఓదార్చి తక్షణ సహాయం కింద రూ. 5వేల ఆర్థిక సహాయం అందచేశారు. మండల తహసీల్దార్ మాట్లాడి మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో నష్టపరిహారం ఇప్పించేందుకు కృషి చేస్తానని ఆయన బాధిత కుటుంబానికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు పిడమర్తి ప్రేమ్‌కుమార్, జార్జి, కూరపాటి మురళీ,ఆనందరావు,పల్లయ్య,అశోక్ పాల్గొన్నారు.

# బిసిలకు 42శాతం రిజర్వేషన్ తీర్మానం పట్ల హర్షం

### సుంకరి ఉపేందర్ వర్మ

చివ్వెంల, మేజర్‌న్యూస్ ః స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు హర్షణీయమని స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం అమలుపై రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం హర్షించదగ్గ విషయమని కాంగ్రెస్ పార్టీ మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు సుంకరి ఉపేందర్ వర్మ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రిజర్వేషన్ల అమలుకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నం సహసోపేతమైనదన్నారు. 42 శాతం రిజర్వేషన్లు చేశాకే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్ళాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం సహసోపేతమైనదన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10 ఏండ్ల కాలంలో బిసిలకు ఉన్న రిజర్వేషన్లు 32 శాతం నుండి 18 శాతంకి తగ్గించి బిసిలకు ప్రాతినిద్యం లేకుండా చేసిందని అన్నారు. బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## మల్లాపురం కురుమ యువజన సంఘం

# నూతన అధ్యక్షుడిగా మోటే శేఖర్ కురుమ



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : మల్లాపురం గ్రామంలో కురుమ యూత్ ఎన్నికలు నిర్వహించడం జరిగింది. ఈ ఎన్నికలలో ఏకగ్రీవంగా అధ్యక్షులు మోటే శేఖర్ కురుమ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా ఒగ్గు మల్లేష్ కురుమ, కోశాధికారిగా గవ్వల నవీన్ కురుమ, ప్రధాన కార్యదర్శిగా కర్రే చింటూ కురుమ, కార్యదర్శిగా కర్రే పుల్లోల మధు కురుమ, ముఖ్య సలహాదారులుగా కంకల మధు కురుమ, మంగ మహేందర్ కురుమ, ఎర్ర అమరేందర్ కురుమ, కర్రె గణేష్ కురుమ కడెం శ్రీధర్ కురుమ, కర్రె భూషల శ్రీనాథ్ కురుమ, నియమితులైనారు వీరికి శాలువాతో మాజీ అధ్యక్షులు కర్రె చంద్రశేఖర్ కురుమ, ఒగ్గు శేఖర్ కురుమ, కర్రె కృష్ణ కురుమ, గౌడ శ్రీశైలం కురుమ, కర్రె మధుపండు కురుమ సత్కరించి ఆర్థిక శుభాకాంక్షలు తెలిపారు. నూతన అధ్యక్షులు మోటే శేఖర్ కురుమ మాట్లాడుతూ ఈ ఎన్నికకు సహకరించిన ప్రతి కురుమా యూత్ సభ్యులకి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు గ్రామంలో కురుమ యువజన సంఘం బరోపేతానికి మరింతగా కృషి చేస్తామని అన్నారు. కురుమ యువజన సంఘం ఆధ్వర్యంలో కురుమ సామాజిక వర్గం బలోపేతం చేయడంతో పాటు యువజన సంఘం ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని అన్నారు. అదేవిధంగా మల్లాపురం గ్రామ అభివృద్ధికి సమస్యలు పరిష్కారానికి తమ సాయశక్తుల కృషి చేస్తామని అన్నారు. తనపై నమ్మకంతో తనకు మల్లాపురం గ్రామ కురుమ యువజన సంఘం అధ్యక్షులుగా బాధ్యతలు అప్పగించిన యువజన సంఘం సభ్యులందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున కుర్మ యువజన సంఘం సభ్యులు నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నుల పంపిణీ




యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట దేవస్థానం పరిధిలోని సంస్కృత పాఠశాలలో ముడుంబై జానకిదేవి కుమారుడు వినయ్ కుమారచార్యులు, కుమార్తె కారంచేడు సుమన శ్రీహరి కుటుంబ సభ్యులు దేవస్థాన ఉప ప్రధానార్చకుల కొడకండ్ల మాధవాచార్యులుగత సంవత్సరం మాదిరిగా ఈ సంవత్సరం కూడా పాఠశాల యందు విద్యార్థులకు పాఠ్యపుస్తకములు, నోట్ బుక్స్ పెన్నులు ప్రతి విద్యార్థికి ఒక సెట్టు చొప్పున 75 మంది విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు నోట్ బుక్స్ పెన్నులు పంపిణీ ద్వారా వారిలో సంతోషం కలిగించి ఎంతో కొంత సహకరించిన వారం అవుతామని అన్నారు. విద్యార్థులు మంచి విద్యను ఆర్జించి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షతో ఈ విధంగా ప్రతి సంవత్సరం పెన్నులు నోటుబుక్కులు ఇస్తూ వారిని ప్రోత్సహిస్తున్నామని అన్నారు ఇదేరకంగా మును ముందు విద్యార్థులను అన్ని విధాలుగా ప్రోత్సహిస్తూ మరిన్ని బహుమతులు అందిస్తూ వారికి వెన్నంటి అండదండలు అందిస్తామని వారు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన సంస్కృత విద్యాపీఠం ప్రధానోపాధ్యాయురాలు ఎస్.జానకమ్మ ఉపాధ్యాయ తదితరులు పాల్గొన్నారు.

# ఆలయంలో విశేష పూజలు

## నరసన్న సన్నిధికి భక్తజన సందోహం





యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయంలో భక్తుల రద్దీ అధికంగా ఉంది. ఆదివారం సెలవు రోజు కావడంతో అధిక సంఖ్యలో స్వామి వారి ఆలయానికి భక్తులు విచ్చేశారు. దీంతో ఆలయ ప్రాంగణంలో భక్తుల సందడి నెలకొంది. క్యూ లైన్లో భక్తులు బారులు తీరారు. ఉచిత ప్రవేశ దర్శనానికి దాదాపు రెండు గంటల సమయం, ప్రత్యేక ప్రవేశ దర్శనానికి దాదాపు గంట సమయం పడుతుంది. ఆర్జిత సేవలు, నిత్యా పూజల్లో పాల్గొని భక్తులు మొక్కులు తీర్చుకుంటున్నారు. భక్తుల రద్దీ అధికంగా ఉండటంతో ఆలయ పరిసరాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. నిత్యా కల్యాణం, లడ్డు ప్రసాదం కౌంటర్లు, సత్యనారాయణ స్వామి వ్రత మండపం, కొండక్రింద కల్యాణ కట్ట, పుష్కరిణి, వాహనాల పార్కింగ్ వద్ద భక్తుల సందడి నెలకొంది. యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్న ఆంధ్ర ప్రదేశ్ సమాచార శాఖ మంత్రి పార్థసారథి వీరికి ఆలయ ఈవో వెంకటరావు ఐఏఎస్ వీరి ఆధ్వర్యంలో దర్శన ఏర్పాట్లు గావించి, వేద మండపంలో, వేద పండితులు, వేద ఆశీర్వచనం చేసి అక్షింతలు అందజేయగా డిఇఓ భాస్కర్ శర్మ స్వామివారి చిత్రపటాన్ని, లడ్డు ప్రసాదం అందజేశారు. ఆదివారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఖజానా 53,64,989.

# బస్టాండ్ మరుగుదొడ్లను వాడుకలోకి తీసుకురావాలి

చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల పట్టణ కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ లో ఉన్న మరుగుదొడ్లను వాడకంలోకి తీసుకురావాలని సిపిఐ చిట్యాల మండల కార్యదర్శి ఎండి అక్బర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బస్టాండ్‌లో ఉన్న మరుగుదొడ్లను ఆదివారం పట్టణ సిపిఐ నాయకులు పరిశీలించారు. ఆర్టీసీ బస్టాండ్‌లో ఉన్న మరుగుదొడ్ల గదులు గత రెండు నెలలుగా తాళాలు వేసి ఉంచడం వల్ల ప్రయాణికులు మహిళలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ఆర్టీసీ బస్టాండ్‌లో మరుగుదొడ్లను వాడకంలోకి తీసుకొచ్చి ప్రయాణికుల ఇబ్బందులను తీర్చాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ చిట్యాల పట్టణ కార్యదర్శి ఎస్కే షరీఫ్, నాయకులు దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.



# తోటి విద్యార్థినికి సహాయం



చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల మండలంలోని నేరడ గ్రామంలో వడ్డేపల్లి సైదులు ఇటీవల మృతి చెందగా, ఆయన కుమార్తె వడ్డేపల్లి మహేశ్వరి గ్రామంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్నది. ఆమెతోటి చదువుతున్న తోటి విద్యార్థులు ఆదివారం 15 కేజీల నూనె డబ్బా, 25 కేజీల బియ్యాన్ని స్నేహితురాలికి అందించారు. విద్యార్థినిలలో ఇలాంటి ఆలోచన రావటం హర్షనీయమని సహచర విద్యార్థినికి అండగా నిలవడం, ఆదుకోవాలని ఆలోచన రావడం వల్ల పలువురు అభినందించారు.

# సుశీలమ్మ ఫౌండేషన్ ద్వారా నిరుపేదలకు సేవలు అందించడమే లక్ష్యం

## ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

## 900 మందికి కంటివైద్య పరీక్షలు - 224 మందికి ఆపరేషన్

మర్రిగూడ, మేజర్‌న్యూస్ : కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ద్వారా మునుగోడు నియోజకవర్గంలో ఉన్న నిరుపేదలకు సేవలు అందించడమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నట్లు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన మర్రిగూడ మండల కేంద్రంలో ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన సుశీలమ్మ ఫౌండేషన్ ద్వారా ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించి ఆయన మాట్లాడారు. ఏ ఒక్క నిరుపేదలు వైద్యం చేయించుకోకుండా బాధపడద్దని తమ ఫౌండేషన్ నిరుపేదలకు ఎల్లప్పుడూ అడ్డగా ఉంటుందని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి తెలిపారు. కంటి వైద్య పరీక్షల కోసం వచ్చిన ప్రజలతో మాట్లాడారు. వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఫౌండేషన్ ద్వారా భోజన సదుపాయాలు ఏర్పాటు చేయించారు. మండల వ్యాప్తంగా 900 కంటి మంది వైద్య పరీక్షలు చేసుకోగా 220 మందిని ఆపరేషన్ కి పంపిస్తున్నట్లు ఫౌండేషన్ వ్యవస్థాపకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెన్నమనేని రవీందర్ రావు, మండల అధ్యక్షుడు రాందాస్ శ్రీనివాస్, శివన్నగూడ ఆలయ కమిటీ చైర్మన్ రాపోలు యాదగిరి, మాల్ మార్కెట్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ నక్క శ్రీనివాస్ యాదవ్, మాజీ చైర్మన్ పాల్వాయి అనిల్ రెడ్డి, మరిగూడ మాజీ సర్పంచ్ మాస నీలిమ చంద్రశేఖర్ , సీనియర్ నాయకులు మహేశ్వరం సతీష్, మేతరి యాదయ్య, మండల మహిళా యువ నాయకురాలు మే 0డు దీపికా రెడ్డి, యూత్ అధ్యక్షుడు అల్వాల్ రెడ్డి, మాజీ సర్పంచ్లు మాదం శాంతమ్మ వెంకటయ్య, ఐతపాక జంగయ్య, దండేటికార్ అనసూయ అంజయ్య, చిట్యాల సరిత యాదగిరి రెడ్డి, మార్నేని నిర్మల లుదయ, ప్రసన్న రవి, శ్రీశైలం, మాధగోని శీను, మహేష్, గొట్టిముక్కుల దేవేందర్, మరికూడా గ్రామశాఖ అధ్యక్షుడు శేఖర్, పంపు వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

